ప్రేయసికి దూరమైన అతడు తిరిగి ఆమెను చూడగలిగాడా?

గంటి రమాదేవి కథ

# కృష్ణపక్షంలో గోదారి

కదలాడే అలల గోదారి చూడగానే నా హృదయం ఉప్పొంగింది. కొద్దిగా వంగి నడుస్తోంది పడవ. గాలి ఎక్కువయినప్పుడు మరీ వంగుతోంది. నేను ఇంకొంచెం వంగి చేతిలోకి గోదారి నీళ్ళు తీసుకొని నోట్లో పోసుకున్నాను.

ఉప్పగా వున్నాయి.

ఏటి అవతల గుడి వుంది. కనకదుర్గ గుడి. ఎవరిదో తెలియని గాయకుడి గొంతుక లలితంగా, మధురంగా, తెరలు తెరలుగా వినబడే పాట. 'నమో వెంకటేశా' అన్నది ఇప్పుడు వినపడడంలేదు.

జీ.... ఏ... ఎస్... జీ గ్యాంగ్—గ్యాంగ్ బజావో బ్యాంగ్ బ్యాంగ్—

మొరటుగా, బొంగురుగా, కఠినంగా వుందా గొంతు.

'ఎవరు పాడుతున్నది?' పక్కన చుక్కాని తిప్పుతున్న కుర్రాడిని.

చాకులా వున్నాడు కుర్రాడు... అందమైన ఫ్లవర్‌వాజులో ఉమ్మెత్త పువ్వులా ఉన్నట్టు.


అతను ఎగాదిగా చూసి అన్నాడు.

"బాలసుబ్బు పాట..."

ఇప్పుడు గుర్తుకొచ్చింది. కొత్తగా పాటలు పాడుతున్న గాయకుడు బాల సుబ్రమణ్యం.

ఇక్కడనుంచి అత్యంత విషాదకర పరిస్థితుల్లో వెళ్లిపోతున్నప్పుడు హృదయాన్ని పిండుస్తూ, బాధగా, భారంగా, తీయగా, మనసు పొరలను తాకుతూ ఆ పాట— ముద్ద బంతిపూవులో మూగకళ్ళ వూసులో "

నాకు శారద గుర్తుకు వచ్చింది. ఆనాటి



ంం రంగులో పరికిణీ— బంగారపు జరీ— పంగపండు రంగు జాకెట్టు— పచ్చటి పాదాలకు పారాణీ— గోల్డెన్ ఏపిల్ రంగులో కాంతివంతమైన ముఖం.

వెన్నెలలో కొబ్బరి మొక్క నీడన పొరుస్తు ంయూ అంది.

''అప్పన్నా! నీ పేరు బాగులేదు ''

నా పేరు బాగాలేదని, మరీ పాత

గోనెపట్టాలా వుండని, నైలాన్‌లా మెరవడం లేదని నాకూ తెలుసు.

''మార్చుకోమంటావా? ఇప్పుడున్న పోరేం పేర్లలో ఏదో ఒకటి తగుల్చుకోనా?... '' అన్నాను శారదతో.

''అదికాదూ అప్పీ— నీ పేరు రామారావో, నాగేశ్వరావో వుండాలని అనడంలేదు—'

''నా పేరు ఒకటేనా అభ్యంతరం ''

శారదతో తనతో తెచ్చిన పొట్లం విప్పి అంది.

''ఇందులో బాగా పండిన పనస తొనలున్నాయి. వాసన బాగుంటుందని మల్లెపూల బుట్టలో దాచాను. చూడు ఎంత రుచిగా, సువాసనగా వున్నాయో—'' అంది.

''నా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు''

''పనస తొనని ఏ పేరుతో పిలిచినా రుచి తగ్గదు. మల్లెపూలను ఏ మాలలో కట్టినా వాటి ప్రత్యేకత మారదు ''

ఆమె మాటలలో అంతరార్థం నాకు అర్థమైంది.

మెత్తని ఆమె అరచేతిని నా చేతిలోకి తీసుకున్నాను.

''శారూ! నా పేరు అప్పారావు అని మార్చుకోనా?''

''వద్దు— పేరులో సింగారమేమీ లేదు నీ మనసులో వున్న బంగారమే నాకు ముఖ్యం.''

వెన్నెల ధారపాతంగా కురుస్తూవుంది. కొబ్బరి చెట్లమీది నుంచి గాలి మంద్రంగా వీస్తూ వుంది. వూరంతా నిశ్శబ్దం.

అప్రయత్నంగా మేమిద్దరమూ లేచాము. నడుస్తూ నది వడ్డుకు వచ్చాము.

సన్నని అలలు గోదాట్లో. అలల కదలిక వంశీ కృష్ణుని పెదాల చిరుకదలికను గుర్తు చేస్తున్నాయి. వినీ వినపడని మురళీరవం.

నిండుగా వెలుగుతున్న చందమామను ఒక చిరుమేఘం కమ్మింది.

నా మనసు చివుక్కుమంది.

శారదవైపు చూసాను. ఆమె ముఖంలో భయం.

''కలవరపడకు— మేఘం సాగిపోతుంది. చంద్ర దర్శనం మరలా అవుతుంది—'' అన్నాను.

శారద ఆకాశం కేసి చూడడంలేదు.

సర్వి చెట్ల మధ్యనుంచి వస్తున్న ఆకారం వైపు చూస్తూ వుంది.

''మా అన్నయ్య '' అంది భయంగా.

ముతక ఖద్దరు పంచె. కుట్టించిన సిల్కు బనీను. చేతిలో ముద్దుగ్ర— కనీ కనపడని ఆ వెలుగు చీకట్లో కొరివిదెయ్యపు చేతిలోని మంటలా మండిపడే కళ్ళు.

''ఒరే— అప్పిగా— నీకిదివరకు చెప్పి చూసాను. వినలేదు— అప్పుడు చెప్పాను— శారద ముఖం చూస్తే చెప్పుతో కొడతానన్నాను. మా ఇంటిలో కాలు పెడితే కాళ్ళు విరగొడతానన్నాను. చెల్లాయి పేరు పలికితే నీ ముందర పళ్ళు రాలగొడతానన్నాను— అయినా నీకు బుద్ధిలేదు—'' హీనంగా అన్నాడు శారద అన్న తిరపతి.

''అప్పన్న కేమి తక్కువని అలా నీచంగా మాట్లాడుతున్నావ్?'' శారద ఎదిరిస్తూ అడిగింది.

''వీడా? రామేశ్వరం సముద్రం దగ్గర

దొరికే గవ్వకుండే విలువ లేదు వెధవకి. ఎండిపోయిన తాటాకులతో కప్పిన కూలుతున్న ఇల్లు. ఎముకల గూడులా మిగిలిన తల్లి. ఈ వెధవను చూస్తుంటే కళ్లు మండుతోంది. పైగా ఆ పేరు చూడు అప్పన్నట... అప్పన్న! బొప్పాసికాయలా మొహం వీడూనూ—''

ఇంటరు అత్తెసరు మార్కులతో ప్యాసయిన నాకు, చాలా ఎక్కువే చదివానని అనిపించేది. ఈ తిరపతిగాడికి అదీ లేదుగదా!

తిరపతి గొంతు పట్టుకున్నాను కోపంలో వాడు పురుగును విదిలించినట్టు విదిలించాడు. దభీమని క్రింద పడ్డాను. కాలు మెలికపడి బెణికింది.

'హు—' అని హుంకరించాడు తిరపతి— ''ఒరే అప్పీ! నీ చప్పిడి దెబ్బలకు భయపడే ఘటం కాదురా ఈ తిరపతి— అన్నాడు.

తిరపతి మీద పగ పెరిగింది— అప్పటి నుంచే.

వాడిని పడేయాలని చూసాను. వీలుకాలేదు—

రౌడీలతో కొట్టించాలనుకున్నాను— డబ్బు లేకపోయింది.

అప్పుడే పిడుగులాంటి వార్త తెలిసింది.

శారద పెళ్లి కుదిరింది—

పెళ్లి కొడుకు రామభద్రం— భూస్వామి.

తిరపతి పట్టు బట్టి చేయిస్తున్నాడీ పెళ్లి.

ఒకరోజు శారదను కలిసాను—

''నీకీ పెళ్లి ఇష్టమేనా?''


''తాంబూలంలో కుంకుడు గింజ పెట్టి ఇస్తే నీ కిష్టమేనా—''

''అయితే రాత్రి నాతో వచ్చేయ్ —''

ఇంట్లోంచి పారిపోవాలని ప్లాను వేసుకున్నాం..

రాత్రికి నాగులపాడు పడవల రేవుకు వచ్చాను. శారద రాలేదు.

అర్ధరాత్రి దాటింది.



ఊళ్ళోకి వెళ్లాను.

తిరపతి ఇంట్లో మంగళవాద్యాలు.

పచ్చటి పందిట్లో, పూలతో అలంకరించిన కల్యాణ మంటపం!

పెట్రోమాక్సులైట్లు దేదీప్యంగా వెలుగుతున్నాయి.

ఆరోజు తెల్లవారుజామున పెళ్ళి.

శారద ఎందుకు రాలేదు?

చీకటిగా వున్న ప్రదేశంలో నక్కి కూర్చున్నాను.

జనం పందిరంతా నిండడం మొదలుపెట్టారు.

క్రమంగా జన సందోహం ఎక్కువైంది.

బ్యాండ్‌మేళం అందుకుంది. పోటీగా డోలూ—సన్నాయి.

కోలాహలం భరించరానంతగా తయారయింది.

హిప్నటైజ్ చేసినట్టు అక్కడే వుండిపోయాను—

ఆ గుంపులో నన్నెవరూ గుర్తుపట్టలేదు.

శారదను గంపలో తీసుకువచ్చారు. పెళ్ళి అలంకరణతో మెరిసిపోతూ వుంది శారద.

వేదమంత్ర ఘోష, అడవి నిశ్శబ్దంలో పూలపై వ్రాలే తేటి ఝుంకారంలా వినపడుతోంది.

పెళ్ళి జరిగిపోతూవుంది.

అప్పుడు తెలిసింది నేనెందుకు కదలలేకపోయానో

నా శరీరంలో శక్తి అంతా హరించుకుపోయింది—

ఈ షాక్ షాక్‌లా అనిపించడంలేదు. అయినా శరీరం మీద దాని ప్రభావం వున్నట్టుంది.

మంగళసూత్ర ధారణ జరుగుతోంది!

శారద కాటుక కళ్ళు పందిరంతా వెతుకుతున్నాయి!!

అది ఎవరి గురించో నాకొక్కడికే తెలుసు!!

నెమ్మదిగా లేచాను—

నాగులపాడు పడవ ఎక్కాను

తెలతెలవారుతూ వుండగా— నా శారదను, తల్లిని, తల్లిలాంటి గోదావరిని వదిలేశాను.

.. ఎన్నాళ్ళయింది ఇది జరిగి—

గతంలోంచి వర్తమానంలోకి వచ్చాను.

జేబులోంచి ఉత్తరం తీసి చదివాను

"ఏపి నా గారూ! శారద కూతురు రేవతి పెళ్ళి! మీరు తప్పక రావాలి—" ఇట్లు తిరుపతి.

శారద ముఖం చూస్తే చెప్పుతో కొడతానన్నాడు. ఇంటిలో కాలుపెడితే కాళ్ళు విరగగొడతానన్నాడు. మరి ఏమిటీ ఆసంగత ఆహ్వానం? అప్పన్న అన్న నా పేరు అస్సాంలో ఎ.పి.నాగా మారిందని తిరపతికెలా తెలుసు? నా ఎడ్రసు ఎవరిచ్చారు వీడికి?

ఎన్నో ఏళ్ళయిపోయింది. మళ్లీ ఇప్పుడు

వెళ్లేటప్పుడు దిగులుగా వంటరిగా హీనంగా— బలహీనంగా శారీరకబలం లేదు — ఆర్థిక బలం లేదు— అప్పుడు—

ఇప్పుడు ధైర్యంగా, ఆత్మస్థైర్యంగా!

సంజిలియార్, గౌహతికి, షిల్లాంగ్‌కి

మధ్య వుంది. ఎ.పి.నా పేపర్ మిల్స్, ఎ.పి.నా పైన్ ఆపిల్ ఎక్స్‌ట్రాక్ట్స్, ఎ.పి.నా కార్డ్‌బోర్డ్స్, ఎ.పి.నా టీ నా కెమికల్స్ లయి బీహార్, వెస్టుబెంగాల్ ఒరిస్సా వరకు వ్యాపించాయి.

నాతో పడవలో కూర్చున్న నా ఫ్రెండు వైపు చూసి అన్నాను.

"ఆర్ యూ ఫీలింగ్ స్ట్రేంజ్!"

"నాట్ ఎటాల్-- యువర్ ఆంధ్రా ఈజ్ లైక్ ఓవర్ బెంగాల్!" అన్నాడు.

అతని పేరు పరిమళ్ సైన్యా. నేను పారిశ్రామికంగా ఎదుగుతున్నప్పటినుంచీ నాతోనే వున్నాడు. అస్సామీ బెంగాలీ.

ఒకందుకు నాకు తిరుపతి మీద కృతజ్ఞతా భావం వుంది.

అతన్ని చూడటంతోనే వూరు వదిలాను

హిమాలయమంత బలంతో ఎంతో తిరిగి వస్తున్నాను.

హఠాత్తుగా అమ్మ గుర్తుకు వచ్చింది

అప్పటికే ముసలిదా వుంది

ఎప్పుడో చనిపోయివుంటుంది.

నా కంటిలో గోదావరి వెల్లువ, పరిమళ్ సైన్యా చూడకుండా కన్నీ తుడుచుకున్నాను.

ఇప్పుడు వూరు ఎలా వుంటుందో?

కాలం తెచ్చే మార్పు ప్రాకృతమైనది మనం ఎప్పటికీ తప్పించుకోలేం.

నాలాగే జుట్టు నెరిసిపోయి వుంటుందా? తెల్లబడి వుంటుందా?

బంగారు రంగులో వుండే ఇసుక, ఎండిన మామిడి ఆకులు అయివుంటాయా!


పడవ ఆగింది.

పరిమళ్ సైన్యా నాకన్నా ముందే దిగాడు.

"చింతా కర్ దేనా! షిప్ వ్యవస్థ హై ఏ కాదే!"

అన్ని ఏర్పాట్లు చేసాడట.

ఏటిగట్టున కారు సిద్ధంగా వుంది. పరిమళ్ ఘటికుడే!



## ఇల్లు!

ఆ బిచ్చగాణ్ణి ఆసక్తిగా అడిగాడు స్టేషన్ మాస్టర్.
"అంత పెద్ద యిల్లు నేనే కట్టించలేకపోయాను. నువ్వెలా కట్టించావ్ రా?"

"మనిద్దరి ఆదాయాలు ఒకటే అయినా ' మీకుంటే లగ్జరీ ఖర్చులు మాకుండవ్ కద్సార్..."

"...!?!?"

—పోలిశెట్టి (బదర్స్) (వడ్లమూడి)

కారు ఊర్లో ప్రవేశించింది.

తిరపతి ఇంటిముందు ఆగింది.

పరిమళ్ కారు తలుపు తెరిచి పట్టుకున్నా

నేను దిగి చుట్టూ చూసాను.

ఊరు ఏం మారలేదు— కొంచెం ముసలిదయిందంతే!

పరుగెత్తుకుంటూ వచ్చాడు తిరపతి.

గుర్తుపట్టాను అదే పంచ బనియను. బరువైన శరీరం— నెరిసిన తల— మారాయి.

"ఏ.పి.వాగారూ?" అన్నాడు జంకుతూ

"అది అప్పుడు వాళ్ళకి— నువ్వు మామూలుగా పిలు—" అన్నాను గంభీరంగా.

ఇంటిముందు పందిరి వేస్తున్నారు—

శారద కూతురు రేవతి పెళ్ళి!

చిన్న అనుమానం, చిరు అలలాలేచి పెద్ద కెరటంగా మారి ఉప్పెనగా మారింది.

రేవతి పెళ్ళి తిరపతి ఎందుకు చేస్తున్నాడు?

శారద భర్త చెయ్యాలి కదా!

అయినా ఈ ఊర్లో ఎందుకు?

[illegible]

"[illegible]—"

"[illegible]" [illegible]

"ఏం అమ్మగారు ఎదురు చూస్తూ వుంటారు?"

నెత్తిమీద పిడుగుపడ్డవాడిలా చూస్తూ [illegible]

"అమ్మ... అమ్మ... వుందా? నాకు ఎందుకు తెలపలేదు" అప్రయత్నంగా

తిరపతిని అనుసరించాను.

అదే ఇల్లు— సగం కూలిపోయి.

మహాపాపికి భగవద్దర్శనం అయినట్టు తబ్బిబ్బయ్యాను.

"అమ్మా—"

శిథిలమైనా, రాలిపోకుండా నా కోసం కొనవూపిరితో ఇంకా వుంది.

పశ్చాత్తాపంతో కుంగిపోయాను. ఇప్పుడున్న నా శక్తితో ఒక తాజ్‌మహల్‌నే కట్టించగలను ఆమె కోసం— భగవాన్! ఆవిడ బ్రతికుందని నాకెందుకు తట్టలేదు.

అమ్మ ఇంకా వుందని, హీనస్థితిలో దీనస్థితిలో వుందని నేను ఎందుకనుకోలేదు

భగవంతుడి చెప్పే సస్పెన్సు కథలో ఇది ఒక మలుపు. అప్పుడు నాకు తెలియదు.

అమ్మ చెప్పే విషయాలు, తల గిర్రున తిరిగేటంత వెర్రెత్తించే సస్పెన్సుతో కూడుకున్నవని.

తిరపతి నన్ను పిలిచింది నా మీద ప్రేమతో కాదు, నేను మంచి వెలుగులో వున్నానని తెలిసి దురాశతో, ఎంతో కొంత [illegible].

నేను ఆలోచిస్తున్నాను. రేవతి పెళ్ళికి తిరపతి పెత్తనం ఏమిటి?

చెప్పింది అమ్మ!

శారద లేదు. రేవతిని కన్న నాలుగేళ్ళకే పోయింది. రేవతి తండ్రి కొన్నాళ్ళు ఇక్కడే బాధ్యతా రహితంగా తిరిగి [illegible]— ఎక్కడో జీవచ్ఛవంలా వున్నాడు.

అమ్మ అనుకోకుండా కనుపిస్తే అబ్బురపడ

ష్టాను— నా అవివేకానికి— ఆవిడ పోయింటుందని అనుకున్నందుకు సిగ్గుపడ్డాను.

శారద వున్నా నాకు లేదు అప్పుడు. పంచభూతాలలో కలిసిపోయిన శారద అసలే లేదు ఇప్పుడు.

చటుక్కున లేచాను.

రేవతిని చూడాలి?

తిరపతి అరుగుమీదే వున్నాడు—

“రేవతిని పిలు?” అన్నాను.

తిరపతి డబ్బు కోసం సిగ్గు లేకుండా ప్రవర్తిస్తాడని అమ్మ చెప్పిన తర్వాత అతని మీద ములకనభావం ఏర్పడింది.

“రేవతీ— రేవతీ—” మార్దవంగా పిలిచాడు తిరపతి. ఊపిరి బిగపట్టి చూస్తున్నాను...

లోపల గజ్జెల చప్పుడు!

ఆకాశనీలం రంగులో పరికిణీ! బంగారపు జరీ— వంగపండు రంగు జాకెట్టు— పచ్చటి పాదాలకు పారాణి ఏపిల్ రంగులో కాంతివంతమైన ముఖం.

ఉద్వేగంతో, ఆనందంతో, సంతోషంతో రేవతి దగ్గరగా వెళ్లాను. కాలము మారినట్టు అనిపించింది.

గుబుక్కున ఆగిపోయాను.

అవే కళ్ళు— అంతరంగ మథనం తెలిపే నీలి నీడల జాలికళ్ళు.

ఆమె చేయి తీసుకుని నా చేతిలోకి తీసుకున్నాను.

నా గురించి రేవతికి ముందే తెలిసినట్టుంది.

“మామా?” అంది.


ఆ పిలుపు నాకు ఎంతో వింతగా అనిపించింది.

నా వయస్సులో వున్నవాడిని ఇప్పటివేళ్ళ పిల్ల “బాబాయ్” అనో, ‘అంకుల్’ అనో పిలవాలి.

“మామా” అన్నదని నాకు కొత్తగా అనిపించలేదు.

ఎన్నో జన్మల తర్వాత కలుసుకున్న అనుభూతి.

## రాజకీయం



అమెరికా మాజీ అధ్యక్షుడు హారీ ట్రూమన్‌ను కొందరు కాలేజీ విద్యార్థులు కలిసినపుడు, “రాజకీయాల్లోకి ప్రవేశించాలంటే ఏమి చేయాలని అడిగారు. అపుడు ట్రూమన్, నింపాదిగా, “మీరు ప్రస్తుతం రాజకీయాల్లో చేరినట్టే! ఎందుకంటే... ఇంకొకరు సంపాదించిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెట్టడం మొదలు పెట్టేసారు కదా?” అన్నాడుట! తమ తల్లిదండ్రుల డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడ్తున్న విద్యార్థులంతా ఆ రోజు మంచి.:. కొంతవరకు మార్పు చెందారట! నిజమే కదా! ప్రస్తుతం ప్రజల డబ్బు ఏమవుతోందో... మన కందరకూ తెలిసిందే కదా!

—జూపిటర్

మనసంతా తృప్తిగా వుంది!

నాతో త్వరగా అన్నాను తిరుపతితో—

"రేవతికి కాబోయే సంబంధం మనదే!'

చెప్పాను.

"ఆ పెళ్ళి కాన్సిల్ చెయ్యి." అన్నాను.

తిరుపతి అయోమయంగా చూసాడు.

"నాకు డబ్బు చాలా వస్తుంది తిరుపతీ!"

అయోమయం నుంచి తేరుకున్నాడు తిరుపతి. ఉత్సాహంగా నవ్వి అన్నాడు.

"అప్పన్నగారూ! మీరెలా చెప్తే అలా!"

పరిమళ్ కి ఫైనాన్సు పిలిచాను.

"షట్ ప్రస్తుత్ ఆటీ?'?

"అమ్మా సవాయి ప్రస్తుత్ ఆటీ" అన్నీ సిద్ధంగా వున్నాయి.

"ఛీఫ్ చేసుకో కొన్ని నోట్ల కట్టలు తిరుపతి అందించాను.

"ఈ పెళ్ళి చెడగొడతాను— అదెంతపని—" అన్నాడు తిరుపతి నోట్లందుకుంటూ.

"అప్పన్నా! నీకు ఏది కావాలన్నా చెప్పు!' అన్నాడు తిరపతి.

"అయితే ఓ పనిచెయ్యి. పెళ్ళి కాన్సిల్ చెయ్యకు" అన్నాను.

ఆయోమయంగా చూసాడు తిరపతి.

"పెళ్ళి కాన్సిలు కాదు. పెళ్ళికొడుకు మారతాడు..."

"నాకు తెలుసు. నువ్వు రేవతిని చూసినప్పుడే అనుకున్నాను— అది నీ పాలబడుతుందని—"

"ఫుష్... ఫుష్" అన్నాను నేను

ఆ రాత్రి పది ఒడ్డుకు వెళ్లాను. కృష్ణపక్షంలో చంద్రుడు. రాత్రి పది దాటిన తర్వాత చంద్ర దర్శనం. ఎర్రగా వున్నాడు చంద్రుడు. రక్తవర్ణంలో వున్న చంద్రుడు బలహీనుడు మనుషుల్లా కాదు. రేవతి నాతో వచ్చింది.

ఆరోజు పడవలో నేనూ, రేవతీ—

ఆ రాత్రి తిరిగి వచ్చి అమ్మకు చెప్పాను రేవతి సంగతి.

"మంచి పనిచేసావు"— అంది అమ్మ—

ఛక్కున తెల్లవారింది.

నేను రేవతిని పెళ్లి చేసుకుంటున్నట్టు వూరంతా వేసవి కాలపు నిప్పులా అంటుకుంది.

అభినందనలతో నన్ను ముంచెత్తారు వూళ్లోవాళ్లు.

నా వెనక నవ్వులు వినిపిస్తున్నాయి.

"ఈ ముదురు బెండకాయకీ ఆ లేత దొండపండుకూ జోడీయా?"

"డబ్బు మహిమ"

"అసలు వీడు దీని తల్లికి మొగుడవవలసినవాడు— ఇప్పుడు దీనికి— ఆలీసం అయినా" ఇలా—

ఆరోజు తోటలో మాంచి విందు పార్టీ ఏర్పాటుచేసాను.

నన్ను తిట్టిన వాళ్లకి ఎక్కువ మందు పోయించాను. నాలుగోరోజు అర్ధరాత్రి పెళ్లి!

నేనూ రేవతీ స్వేచ్ఛగా తిరుగుతూనే వున్నాం. కృష్ణపక్షపు చంద్రుడు మా వెన్నెల విహారాలకు సహకరించడంలేదు.

వాగేవాగే నోళ్ళు, తాగితాగి చచ్చుబడ్డా

యి. ఖర్చయ్యే నోట్లకట్టలు, తాగని నోళ్ళు మాయించాయి. పరిమళ్ సైక్యా నాతో అన్నాడు.

"సర్! దిసీస్ నాట్ కరక్ట్" నాకు తెలుసు—పరిమళ్ మా పెళ్ళికి ఒప్పుకోడని. ఎమోషనల్‌గా వుండే బెంగాలీ పరిమళ్ సైక్యా.

పరిమళ్ తో నా ప్రేమగాథ చెప్పాను. ఎందుకు తప్పిపోయిందో చెప్పాను. ముఖ్యంగా జరగవలసినది చెప్పాను. పరిమళ్ ముఖం, కాలీఫ్లవర్‌లా వికసించింది. 'సచ్ కుఛీ తయ్యారీ అబే!' అన్నాడు. (అంతా తయ్యారుగా వుంది).

నాలుగురోజులిట్టే గడిచిపోయాయి. ఆ రాత్రి పెళ్ళి.

రేవతిలో చెప్పరాని ఆనందం. తిరపతి పెళ్ళిపందిరి అద్భుతంగా అలంకరించాడు. కళ్ళు జిగేల్మనిపించే విద్యుత్ దీపాలు. చెవులు హోరెత్తించే పోలీస్ బ్యాండ్.

నేనెవరినీ పిలవలేదు.

అయినా జనం పందిరంతా నిండిపోయారు. ముహూర్తం సమీపించింది.

పరిమళ్ నాతో వచ్చి చెప్పాడు.

రొటీన్‌గా పురోహితుడు మంత్రాలు చదవడం మొదలుపెట్టాడు.

పెళ్ళి అలంకరణలలో రేవతి రోజా మొగ్గలా వుంది.


హఠాత్తుగా పెళ్ళి పందిట్లో వాతావరణం మారిపోయింది.

తిరపతి రెచ్చిపోయి అరుస్తున్నాడు. పందిట్లో ఎవర్నో చూస్తూ. 'నీకు బుద్ధి లేదా? రేవతి పేరు, ఫునికే, జ్ఞాపకం నీకు వుండకూడదని చెప్పిన మాట అంత తొందరగా మర్చిపోయావా?...''

నేను చూశాను.

పరిమళ్ సైక్యా, సన్నగా, పొడుగ్గా వున్న యువకుడితో పెళ్ళి పందిట్లోకి వస్తున్నాడు.

రేవతి కళ్ళల్లో శ్రావణ కాంపు వర్షపు మెరుపు!



నేను నవ్వుతూ చూశాను రేవతివైపు.

తిరుపతి తెల్లబోయాడు నన్నుచూసి.

నాకు ముందే అనుమానం వచ్చింది. నీ నాటకం చూసి. నువ్వు దీనికిచ్చి పెళ్ళి చేయబోతున్నావని. దీని తల్లిలాగే ఇదీ ప్రేమలో పడింది. ఈ అర్బకపు వెధవతో

అరుస్తున్నాడు తిరపతి.

'నేను చేసుకుంటే నీకభ్యంతరం లేదా?

'లేదు' అన్నాడు తిరపతి.

కొంచెంసేపాగి అన్నాను.

'ఎందుకు?'

'నువ్వెక్కడ! వాడెక్కడ?'

'అప్పటికీ ఇప్పటికి నాలో వచ్చిన మార్పు డబ్బెక్కడే

'అయినాసరే' ఈ పెళ్ళి జరిగితే మా వాళ్ళొప్పుకోరు' అని తిరపతి సైగ చేసాడు.

మొరటుగా వున్న పదిమంది క్రూరంతో సిద్ధమయ్యారు.

'సబ్ కుచ్ తయారీ హై' అన్నాడు మరిమళ్ళో !

ప్రాక్టర్లెండా జనం దిగారు. నా మనుష్యులు. పరిమళ్ళో ఏర్పాటుచేశాడు.

తిరపతి బిక్కచచ్చిపోయాడు. ప్లేటు ఫిరాయించి అన్నాడు.

'పెద్దమనుషులూ చూడండయ్యా తను పెళ్ళాడతానని ఇప్పుడిలా అయినా ఈ పెళ్ళి ఇక్కడ జరగడానికి వీల్లేదు'

నేను మెల్లిగా అన్నాను

'ఈ పెళ్ళి జరగదు'

నిలువుగుడ్లు వేసాడు తిరపతి.

పందిట్లో జనంలో కలకలం

'ఈసారి మతిపోయింది' అన్నారు.

చేతితో సంజ్ఞ చేసాను వాళ్ళావద్దని. నా ఉప్పుతిని, నా సారాతాగి, నా డబ్బుతీసుకున్న శరీరాలు వాళ్ళ నోరు మూయించాయి

'పైకి చూడండి' అన్నాను ఆకాశంవైపు చూపుతూ అన్నాను.

అర్ధచంద్రుడు మినుకుమినుకుమంటున్నాడు. నేను అన్నాను.

రేవతి ముందు నేను కృష్ణపక్ష చంద్రుడిని. నాకా విషయం తెలుసు. ఇక్కడకు రాగానే నాకు అన్ని విషయాలు తెలిసాయి. రేవతికి ఇష్టంలేని పెళ్ళి చేస్తున్నాడు తిరపతి. మా అమ్మా అన్నీ చెప్పింది.

ముదిమి వయస్సులోవున్న మా అమ్మకు అంతా జ్ఞాపకం వుంది. శారద నాకు ఎలా దూరమైందో తెలుసు.

అలా రేవతికి జరగకూడదని ఆమె కోరిక!

అప్పుడు నాకు శక్తిలేదు.

ఇప్పుడు అంగబలం, అర్ధబలం పుష్కలంగా వుంది నాకు! తిరపతి మూర్ఖత్వం తెలుసు. ధనదాహబాధితుడైన తిరపతి నాకు రేవతి నివ్వడానికి వప్పుకున్నాడు.

రేవతిని చూసిన మొదటిక్షణం గ్రహించాను. అదే చూపు శారద పెళ్ళిపందిట్లో చూసిన ఆఖరి వీక్షణం.

అది నన్ను వెంటాడుతూనే వుంది!

"మరైతే ఈ పెళ్ళి చెయ్యను అంటారేమిటి"

"అవును చేయను— ఇక్కడ చేయను. దుర్భరమైన నా పాత జ్ఞాపకాలకు ప్రతీకగా

నిరిచిన ఇక్కడ వేయను. మొగ్గలాటి రేవతికి ఇప్పుడే వేయను. మనిషిగా తీర్చిదిద్ది, అప్పుడు వేస్తాను."

"అంతవరకు వీడు రేవతికోసం ఎదురు చూస్తూ వుంటాడా?" జనంలో ఎవరో అరిచాడు పరిహాస్ ప్రక్కనున్న యువకుడిని చూపిస్తూ.

నేను సమాధానం చెప్పలేదు. నాకు తెలుసు ఏమంటాడో

"ఎన్నాళ్ళయినా వుంటా' అన్నాడు ఆ యువకుడు.

* * *

తెల్లవారుతూండగా గోదావరివైపు వెళ్ళాను.

బహుశా ఇది ఆఖరిసారి ఇక్కడకు రావడం.

అమ్మను తీసుకుని వెళ్ళిపోతాను—

మళ్ళీ స్వప్నపక్షంలో గోదావరిని చూడను చూడలేను.

*

## కార్క్ ట్రీ!



సీసాలకు బిగించే బిరడాలను 'కార్క్' వృక్షం కాండంనుంచి తయారుచేస్తారు. ఎల్లకాలాలు పచ్చగా వుండే 'ఓక్' జాతి వృక్షం. పోర్చుగల్, స్పెయిన్, ఆల్జీరియా దేశాలలో అధికంగా పెరుగుతుంది. ఈ వృక్షం నాటిన నాటినుండి 20, 25 సంవత్సరాలలో బాగా ఎదిగి, బెరళ్ళు కోసి వాడుకునే స్థితికి వస్తుంది. కాండానికి ఇరుపక్కలపై బెరళ్ళను కోసి దాన్ని ఉడికిస్తారు. గట్టిగా ఉండే పై పొరను వేరుచేస్తారు. దీని బెరడును ఉడికించటంవల్ల ఈ మొక్క బెరడుకుండే జిగురును, టానిక్ యాసిడ్‌ను పోగొట్టబడుతుంది. అంతేగాకుండా బెరడుకు సాగే గుణం కూడా ఏర్పడుతుంది. కార్క్ వృక్ష బెరడును బిరడాలుగా ఎలా ఉపయోగిస్తాయో సశాస్త్రీయంగా తెల్సుకుందాం. ఈ వృక్ష బెరడులోని కణాల నిర్మాణ సాంద్రత ఎక్కువ. ఒక ఘనపు అంగుళం బెరడులో 200 మిలియన్ల కణాలుండటంచేత ఒక్కో కణ 14 కణాలకు రెసిన్‌చేత అతికించబడి ఉండటం చేత, ప్రతి ఘనపు అంగుళంలో సగభాగం గాలిచేత నింపబడి ఉండడం చేత కార్క్ చాలా తేలికగాను, సాగే గుణంచేత ఉంటుంది. అంతేగాక ఎంత గట్టిగా ఒత్తినా, తన సహజ రూపానికి తిరిగి వచ్చేస్తుంది. కార్క్ వృక్ష బెరడును బూట్ల సోల్స్‌లోను, పైప్ కవరింగ్స్ కోసం వాడతారు.

—ప్రాతూరి